

2లో

**ఇంద్ర ఏసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల**


RK అగ్నిన్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 05 శనివారం సంపుటి : 28 సంచిక : 238


# ప్రకాశం జిల్లా లో వైసీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తాం



**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

అగ్ని న్యూస్, ఒంగోలు(అక్టోబర్ 04) : ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని గా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. అధికారం లేని సమయంలో, కష్టకాలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పిన్న వయసులో ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి న డా. శివ ప్రసాద రెడ్డికి సంపూర్ణ మద్దతు, తోడ్పా టును ఇస్తామని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త అన్నా రాంబాబు ప్రకటించారు. ఒంగోలు నూతన పార్టీ కార్యాలయంలో శుక్ర వారం జరిగిన జిల్లా అధ్యక్ష పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ, క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన దర్శి ఎమ్మెల్యే డా. బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, సమ ర్థవంతంగా పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలను సమన్వయంతో నడపగ లరనే విశ్వాసం ఉందన్నారు.ఇకపై జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్తేజంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేందుకు పార్టీ అధిష్టానం,జిల్లా నాయ కత్వం పనిచేస్తుందన్నారు.

# జోరుగా అసైన్డ్ భూముల వెరిఫికేషన్



అగ్ని న్యూస్, కొనకనమిట్ల (అక్టోబర్ 04): గత ప్రభుత్వము ప్రవేశపెట్టిన ప్రి హెూల్డ్ అఫ్ అసైన్మెంట్ భూముల జాబితాను ప్రస్తుత ప్రభుత్వం రీ వెరిఫికేషన్ చేయమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. జెసి ఆదేశాల మేరకు కొనకనమెట్ల తహశీల్దార్ వారి కార్యాలయంలో శుక్రవారం స్పెషల్ కలెక్ట ర్ సుగుణమ్మ నేతృత్వంలో ప్రతి గ్రామానికి ఒక టీం ను కేటాయించి రీ వెరిఫికే షన్ ప్రారంభించారు. సదరు టీం సభ్యుల ద్వారా గ్రామాల్లోకి వెళ్లి భూములను పరిశీలించటం,గ్రామ రికార్డులను పరిశీలించటం చేపట్టారు. అనంతరం వాటిని ఫిల్టర్ చేసి నివేదిక ప్రభుత్వం వారికి పంపే విధంగా అధికారులు చర్యలు తీసు కోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంక్వయిరీ ఈనెల 10 వ తారీఖు లో పు పూర్తి చేయాలని అధికారులు సూచించారని చెప్పారు. గ్రామాల్లో

2లో

# నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 04): అమరావతి సచివాలయం లోని మినిస్టర్స్ క్యాంప్‌కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు అంశాల పై చర్చించారు. నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించాలని వారిని కోరగా అందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు.

# కాసులు కొట్టు క్యాస్ట్ సర్టిఫికెట్ పట్టు

**- తహసీల్దార్ కార్యాలయం లో ప్రతి పనికి ఒక రేటు**

**- కంప్యూటర్ ఆపరేటర్ ను తన పక్కనే పెట్టుకొని అవినీతికి పాల్పడుతున్న తహసీల్దార్**

**- ధర్నా చేసిన టీడీపీ జనసేన నాయకులు**





అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 04): మండల కేంద్రమైన తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం లో ప్రతి పనికి ఒక రేటు కేటాయించి ప్రజలను జలగల్లా పీక్కొని తింటున్నారు. విద్యార్థులకు చదువులకు కావలసిన కులం, ఆదాయం, నేటివిటి, ధ్రువపత్రాల కు కూడా 500 రూపాయలు ఇస్తేనే సంతకం చేస్తున్నారు. లేదంటే ఆ సర్టిఫికెట్స్ అక్కడే ఉంటాయి. వి ఆర్ ఓ లు, డిప్యూటీ తహసీ ల్దార్ సంతకం చేసి పంపించిన తహసీల్దార్ జయవర్ధన్ చేయి తడపనిదే సంతకం చేసే ప్రసక్తే లేదని భీష్మించుకుని కూర్చున్నాడు. వి ద్యార్థుల తల్లి తండ్రులు సర్టిఫికెట్స్ కూడా డబ్బులు ఇవ్వాలని ప్రశ్నిస్తే ఇక్కడికి తహసీల్దార్ గా వచ్చేందుకు లక్షలు వెచ్చించి వచ్చిన ట్లు బహిరంగంగా చెప్పడం విశేషం.తహసీల్దార్ కంప్యూటర్ ఆపరేటర్ ను తన రూమ్ లో తన సమీపంలో పెట్టుకొని డబ్బులు ఇచ్చి న వారికే అప్రూవల్ కొట్టేలా ఏర్పరుచుకొని ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నాడు. తహసీల్దార్ బరితెగించి కార్యాలయంలో

2లో

## ప్రకాశం జిల్లా లో వైసీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తాం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 04) : ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆర్టీసీ ఇంద్ర ఏసి బస్సులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ఆర్టీసీ డిపో నుంచి ఇప్పటి వరకు ఇంద్ర ఏసీ బస్సులు లేవని చెప్పారు. ప్రస్తుతప్రభుత్వం మార్కాపురం ఆర్టీసీ డిపో నుంచి కొత్త బస్సులకు అనుమతి ఇచ్చిందని, తదనుగుణంగా రెండు ఇంద్ర ఏసీ బస్సులు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయన కొంత దూరం బస్సు నడిపి కార్యకర్తలకు ఉత్తేజం కలిపించారు.కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సింహులు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్ళపల్లి సత్యనారాయణ, గఫార్, ఖాన్,మద్రి కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా అసైన్డ్ భూముల వెరిఫికేషన్

మొదటి పేజి తరువాయి

దండోరా ద్వారా ప్రజలకు తెలియపరచి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఉన్నతాధికారులు టీం సభ్యులకు సూచనలు ఇచ్చారని సిబ్బందిపేర్కొన్నారు. కాగా కొనకనమిట్ల మండలంలో 12750 ఎకరాల ఫ్రీ హొల్డ్ భూములు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.

## కాసులు కొట్టు క్యాస్ట్ సర్టిఫికెట్ పట్టు

మొదటి పేజి తరువాయి

చిన్నపాటి ఉద్యోగి చేత వసూలు చేపిస్తు దండుకుంటున్నాడు. తర్లుపాడు గ్రామానికి చెందిన సయ్యద్ అల్లాబక్షు తన కుమార్తె రహీమున్ డి ఎస్ సి పరీక్షల కొరకు రెసిడెన్సీయల్ సర్టిఫికెట్ అక్టోబర్ ఒకటవ తేదీ న దరఖాస్తు చేసుకోగా వి ఆర్ ఓ నూనె విజయ భాస్కర్ రెడ్డి దరఖాస్తును పరిశీలించి నివేదికను తహసీల్దార్ కు పంపించారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నజూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్ పరిశీలించి సంతకం చేసి తహసీల్దార్ సంతకం కోసం ఫైల్ పెట్టారు. తహసీల్దార్ సంతకం పెట్టాలంటే 500 రూపాయలు ఇస్తేనే పెడతా అని భీష్మించుకుని కూర్చోవడంతో అల్లాబక్షు ఈ విషయాన్నీ పత్రిక విలేకరులకు తెలియపర్చగా తహసీల్దార్ కు డబ్బులు ఇస్తూ ఫోటో తీయబోగా ఫైల్ ఇసిరి వేసి అల్లాబక్షును గెంటి వేశాడు. ఈ విషయం టీడీపీ జనసేన నాయకులకు సమాచారం అందడంతో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అవినీతి తహసీల్దార్ డౌన్ డౌన్ అంటూ ధర్నా చేశారు. ఎట్టకేలకు ధర్నా చేస్తున్న కూటమి నాయకుల వద్దకు వచ్చి తప్పుఅయిందంటూ సయ్యద్ రహీమున్, రెసిడెన్సీయల్ సర్టిఫికెట్ మీద సంతకం చేసి ఇచ్చారు.కొన్ని రోజుల క్రితం ఒక విద్యార్థికి ఆర్మీలో ఉద్యోగం వచ్చిందని కౌంటర్ సర్టిఫికెట్ కోసం తన చుట్టూ 4 రోజులు తిప్పుకున్నాడని, తర్లుపాడు గ్రామములో ఒకరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ కోసం డబ్బులు డిమాండ్ చేసాడని ఆరోపణలు ఉన్నాయని ఈ అవినీతి తహసీల్దార్ జయవర్ధన్ పై చర్యలు తీసుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కి, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకటత్రినాధ్ కు ఫోన్ లో పిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్య విభాగం సభ్యులు పుచ్చనూతల గోపినాథ్, మాజీ కోప్షన్ అఫ్రోజ్,టీడీపీ నాయకులు షేక్ ఖాసీంవలి, పొదిలి కృష్ణ, సయ్యద్ పీరా,జనసేన నాయకులు సిద్ధం భాస్కర్, మువ్వా సురేష్ జి బాలరాజు తో 20 మంది పాల్గొన్నారు.



## దసరా తరువాత పది నియోజకవర్గాలలో చంద్రబాబు యాక్షన్ ప్లాన్

(అగ్ని ప్రతినిధి, అమరావతి)రాష్ట్రంలో పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై తీవ్ర అసంతృప్తితో పార్టీ క్యాడర్ రగిలిపోతున్నట్లు అధిష్టానం గుర్తించింది. అలాంటి నియోజకవర్గాలలో జరుగుతున్న పరిణామాలపై హైకమాండ్ దృష్టి సారించి చర్యలకు సిద్దమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో మండలాల వారీగా పార్టి కోసం కష్టపడిన నాయకులను గుర్తించి త్రీమెన్ కమిటీలు వేసే దిశగా అడుగులు వేయనున్నట్లు టిడిపి రాష్ట్ర నాయకులు పేర్కొంటున్నారు. పార్టి కోసం ఎవరు కష్టపడ్డారు, పార్టి కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరు ఆర్థికంగా అండగా నిలిచారు, ఏ నాయకుడు ఎంతమేర పార్టి కోసం పనిచేశారు అనేది పూర్తి సైంటిఫిక్ డేటా అధినేత తన వద్ద ఉంచుకోని అంతర్గతంగా సమీక్షిస్తున్నారు. దీంతో సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు ఝలక్ తప్పదని విశ్లేషకులు బావిస్తున్నారు.ఏ నాయకుడిని, కార్యకర్తని పార్టీకి దూరం కానివ్వడానికి వీలు లేదు అని, ఏ స్థాయి నాయకుడికి అయినా నష్టం జరగడానికి వీలు లేని విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న టిడిపి హైకమాండ్. 2014-2019 మధ్య తరహాలో శాసనసభ్యుల మీద పార్టిని వదిలేసి నష్టపోయిన పరిస్థితి కనపడింది. మరలా అదేవిధంగా వ్యవహరిస్తే కొన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు చేసే అరాచకాలు, అక్రమ సంపాదన, క్యాడర్ ని నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో రాబోయే ఎన్నికలలో పార్టి తీవ్రంగా నష్టపోతుంది అని అధిష్టానం బావిస్తుంది.ముఖ్యంగా పార్టీ సెంట్రల్ ఆఫీసుకి కనక ఎమ్మెల్యే వలన ఇబ్బంది పడుతున్నాం అని గాని, ఏదైనా సమస్య ఎమ్మెల్యే పరిధిలో ఉన్నప్పటికి కూడా పరిష్కరించ లేక పోవడం , కొన్ని చోట్ల కార్యకర్తలు ఆగ్రహాలతో కట్టలు తెంచుకోని రోడ్లపైకి రావడం, మీడియా ముందు వారి ఆవేదన వెలిబుచ్చడం వంటి వాటి గురించి సదరు ఎమ్మెల్యే లపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీరు మీ నియోజకవర్గాలలో సమన్వయం చేసుకోలేకపోవడం వలనే కదా వారు సెంట్రల్ ఆఫీసు వరకు వచ్చి వేడుకుంటున్నారు, దీని పై సదరు ఎమ్మెల్యే లను ఉద్దేశించి “ఇంత అసమర్ధంగా ఉన్నారా, ఒంటెద్దుపోకడ మంచిది కాదు అని ఆ ఎమ్మెల్యేలపై అధినేత ఆగ్రహిస్తున్నారు.రాజకీయాలలో భేదాభిప్రాయాలు ఉండటం సహజం, వాటిని చర్చించుకోని సమన్వయం చేసుకోవాలి, అంతే కానీ క్యాడర్ ను గాలికి వదిలేస్తా అంటే పార్టి హైకమాండ్ చూస్తూ ఊరుకోదు అని కొందరు సీనియర్ నేతలకు బాబు చురకలు అంటించారు అని తెలిసింది. దీంతో కొందరి ఎమ్మెల్యేల పనితీరును పార్టి ఇంటిలిజెన్స్ టీంల ద్వారా సమాచారాన్ని అధినేత ఇప్పటికే తెప్పించుకున్నారు. కొంత సమయం వేచిచూసి సరిదిద్దుకుంటారా సరే, లేదంటే పార్టి సొంత యాక్షన్ ప్లాన్ తో నియోజకవర్గాలలో పార్టిని క్యాడర్ ని బలోపేతం చేయాలనే ఆలోచనతో ఉన్నారు.విజయదశమి తరువాత దీనిపై అధినేత పార్టి ముఖ్య నేతలతో చర్చించి ముందుగా మరీ క్యాడర్ ఎక్కువగా ఇబ్బంది పడుతున్న ఓ పది నియోజకవర్గాలలో దీన్ని అమలు చేయాలని బావిస్తున్నారు.అధినేత ఇలాంటి నిర్ణయాలు తీసుకోని కార్యకర్తలను క్యాడర్ ను కాపాడటం ముమ్ముందు కూడా పార్టికి మంచి రోజులు ఉంటాయి అని టిడిపి క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## ఏపీలో చిన్న ఆలయాలకు సాయం 5000 నుంచి రూ.10 వేలకు పెంపు





(అగ్ని ప్రతినిధి,అమరావతి)ఏపీలో ఆదాయం లేని చిన్న, చిన్న దేవాలయాల్లో ధూప,దీప, నైవేద్యాల కోసం ప్రతి నెలా ప్రభుత్వం అందించే సాయాన్ని రూ.5,000 నుంచి రూ. 10,000 లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో రూ.7 వేలు రూపాయలు ఆలయ అర్చకుడి భృతి గా, రూ.3 వేలు దేవుని పూజలకు వినియోగించాలని పేర్కొంది. ఈ మొత్తాన్ని అర్చకుడి ఖాతాలోనే జమ చేస్తామంది. దీనివల్ల రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ప్రయోజనం చేకూరనుంది.ఐతే ప్రభుత్వంపై అదనంగా ఏటా రూ.32.40 కోట్ల భారం పడనుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మిరప పొలాలను పరిశీలించిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ బృందం




అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 04) : మండలం లోని తిప్పాయపాలెం రైతు సేవా కేంద్రంలో ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అధ్యక్షతన కేంద్ర వ్యవసాయ బృందం చే ప్రస్తుతం సాగులో ఉన్న మిరప పంటల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీమ్ డైరెక్టర్ సన్నీ శేఖర్ ఆనంద్ మిరప సాగులో రైతులు ఆచరిస్తున్న సస్య రక్షణ చర్యల గురించి, మిరప పంటలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. ఆయన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకోసం కేంద్ర ప్రభుత్వం పురుగు, తెగుళ్ల నివారణకు సంబంధించి ఎన్.పి.ఎస్.ఎస్ అనే యాప్ రూపొందించిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు ఫోటో తీయడం ద్వారా, తమ పొలాల యందు వచ్చే పురుగులు, తెగుళ్లను గుర్తించి, వెంటనే దాని నివారణకు గల సూచనలు యాప్ లోనే చూపిస్తుందని, తదనుగుణంగా పరుగు, తెగులు మందులు వాడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సంయుక్త, మేఘన, ఆర్.బి.కె సిబ్బంది శివశంకర్ నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రులు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 04) : శ్రీ దేవి శరన్నవ రాత్రులు సందర్భంగా నెహ్రూ బజార్ సాయిబాబా మందిరం ఆవరణలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానము నందు ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. పార్వతీదేవికి నయనానందకరంగా అలంకరణలు చేశారు. ఐసీడీఎస్ విశ్రాంత పీడీ యార్లగడ్డ ధనలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఆలయ అర్చకులు మైలటూరి రవిశంకర్ శర్మ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు.

## ఆదిలక్ష్మి అవతారంలో రాజ్యలక్ష్మి అమ్మవారు



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 04) : మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో శ్రీమత్ రాజ్యలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు రాజ్యలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారు. ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు నయనానందకరంగా అమ్మవారి ని అలంకరించారు. కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

## ఈ నెల 15 నుంచి 108 రీచ్ లలో ఇసుక తవ్వకాలు



(అగ్ని ప్రతినిధి, అమరావతి) రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి 108 రీచ్ లలో మాన్యువల్గా ఇసుక తవ్వకాలు, లోడింగ్ ప్రారంభించనున్నామని, దాంతో ఇసుక నిల్వలు భారీగా పెరుగుతాయని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. 108 రీచ్ లలో 70 లక్షల టన్నుల ఇసుక ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. యంత్రాలతో ఇసుక తవ్వకాల కోసం ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## పార్వతిదేవి అవతారంలో రాజరాజేశ్వరీ దేవి







అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 04) : మండలంలోని గజ్జలకొండలో వెలసిన ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి పీఠం లో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు పార్వతి దేవి అవతారము లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ,సుదర్శన సహిత ధన్వంతరి నవగ్రహ హెూమము, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, తీర్థప్రసాదాలు వితరణ అనంతరం అన్న సంతర్పణ జరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని పీఠం నిర్వాహకులు శిరసనగండ్ల శ్రీనివాస శర్మ, శిరసనగండ్ల చంద్రశేఖర శర్మ లు కోరారు.

## ఎస్సై బ్రహ్మానాయుడి కి సన్మానం




అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 04): తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు ని వేణుగోపాలస్వామి ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కరరావు, వీరభద్ర స్వామి, రామాలయం అనువంశిక ధర్మకర్త నేరెళ్ల సాంబశివరావు, మండల టిడిపి నాయకులు కుందురు చిన్న కాశిరెడ్డి, సిఆర్పి గోసు వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారుగ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఎస్సై కి తెలిపారు.

## లీడ్ క్యాప్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 04): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యాల రావు కు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం తాడేపల్లిలోని లీడ్ క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన మాణిక్యాల రావు ను పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కిట్స్ లో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన






అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 04): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దారవీడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి అనిల్ కువార్ పాల్గొని మాట్లాడుతూ 2 వ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. అంతేగాక సెల్ ఫోన్స్ వాడకూడదు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణా రెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# కోటి 30 లక్షలతో అమ్మవారికి అలంకరణ

అగ్ని న్యూస్ ,గిద్దలూరు( అక్టోబర్ 04): కోటి 30 లక్షల కొత్త కరెన్సీ నోట్లతో అమ్మవారు దర్శనమిస్తున్నారు. గిద్దలూరుకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శరన్నవరాత్రులలో భాగంగా ధన లక్ష్మి రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇస్తున్నారు.కొత్త కరెన్సీ నోట్లతో ఆకర్షిస్తున్న ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆల యానికి భక్తులు తండోప తండాలుగా తరలివస్తున్నారు.. ప్రతి సంవ త్సరం ధనలక్ష్మి అమ్మవారిని కొత్త కరెన్సీ నోట్లతో అలంకరిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# డీపీఓ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీడీవో చందన



(అగ్ని ప్రతినిధి, గుంటూరు)గుంటూరు జిల్లా పంచాయతీ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బివిఎన్ సాయికుమార్ ని శుక్రవారం వారి కార్యాలయంలో మేడి కొండూరు మండల ఎంపీడీవో తోట చందన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. చందన ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం ఎంపీడీవో గా పనిచేయగా, సాయికుమార్ మార్కాపురండియల్డీఓ గా పనిచేశారు. వీరిరువురూ తాజా బదిలీలలో గుంటూరు జిల్లా కు వచ్చారు.

# అల్లూరి పోలేరమ్మ కు విశేష పూజలు



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 04): దేవీ నవరాత్రులలో భాగంగా శ్రీ మహా కాళి, మహాలక్ష్మి ,మహా సరస్వతి స్వరూపిణి గ్రామ రక్షకి శ్రీ అల్లూరి పోలేరమ్మ అ మ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నవరాత్రులలో భాగంగా శుక్రవారం రెం డవ రోజు ప్రాతఃకాల సమయంలో అమ్మవారికి షోడశో ప్రచార పంచామృత సహి త విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి తదుపరి సహస్రనామ అర్చన నిర్వహిం చడం జరిగినది అని ఆలయ సిబ్బంది శ్రీధర్ రెడ్డి తెలిపారు.



## అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు





అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 04): మార్కాపురం చెరువు కట్ట, అలుగు పై అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను అధికారులు శుక్రవారం జెసిబి సాయంతో కూల్చి వేశారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలు తొలగించాలని రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చినా,వారి నుంచి స్పందన రాకపోవడంతో శుక్రవారం రెవెన్యూ, జల వనరుల శాఖ, పోలీసులు సంయుక్తంగా అక్రమ కట్టడాలను కూల్చివేశారు. దీంతో పట్టణంలోని అక్రమార్కులు భయాందోళనకు గురవుతున్నారు.

## బూచేపల్లి శివ ను అభినందించిన గొంగటి



అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 04) : ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒంగోలు పట్టణంలోని వైఎస్ఆర్ సిపి నూతన కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా లోని పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు,దొనకొండ మండల మాజీ జెడ్పిటిసి గొంగటి శ్రీకాంత్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు .కార్యక్రమంలో దొనకొండ మండల నాయకులు, దర్శి నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)